# Media Coverage Report

## PRU Visakhapatnam

## Ministry of Defence

**18 Jan 24**

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Deccan Chronicle | |
| **Date** | 18 Jan 24 | **Language**: English |

# Vikramaditya, Vikrant to star in MILAN 2024

## Indian Navy to deploy aircraft carriers on February 19 in Vizag

**DC CORRESPONDENT**
VISAKHAPATNAM, JAN. 17

- **THE PORT** city is gearing up to host the international naval exercise from February 19 to February 27, 2024 under auspices of the Eastern Naval Command (ENC) of the Indian Navy.
- **VICE ADMIRAL** Rajesh Pendharkar, Flag-Officer Commanding-in-Chief (FOC-in-C) ENC, revealed that MILAN-2024 will witness participation from nearly 50 friendly countries, including delegations and 20 foreign warships, alongside one maritime patrol aircraft.

Indian Navy has announced deployment of its formidable aircraft carriers – INS Vikramaditya and INS Vikrant – on the Eastern Seaboard off Visakhapatnam during the MILAN-2024 exercise.

The port city is gearing up to host the international naval exercise from February 19 to February 27, 2024 under auspices of the Eastern Naval Command (ENC) of the Indian Navy.

Vice Admiral Rajesh Pendharkar, Flag-Officer Commanding-in-Chief (FOC-in-C) ENC, revealed that MILAN-2024 will witness participation from nearly 50 friendly countries, including delegations and 20 foreign warships, alongside one maritime patrol aircraft.

The Vice Admiral addressed concerns about increasing Chinese presence in the Indian Ocean Region, though it may have legitimate economic reasons.

He underlined that Indian Navy remains vigilant, keeping a close eye on activities of extra-regional forces in the region.

MILAN-2024 involves an array of programmes, including an international maritime seminar, table-top exercises, a demonstration of Indian Navy's deep submergence rescue vessel, multilateral sea exercises, a city parade, and various social and cultural events.

The joint drills will underscore Indian Navy's expanding role in the Indian Ocean Region (IOR) as a first responder and preferred security partner.

MIAN-2022, held in Visakhapatnam from February 25 to March 4, 2022, witnessed participation from 40 countries.

The upcoming MILAN-2024 is poised to be the largest multilateral military war game hosted by India, featuring large-force manoeuvers, advanced air defence operations, anti-submarine warfare and anti-surface drills.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | The Hindu | |
| **Date** | 18 Jan 24 | **Language**: English |

# Make Indian Navy's MILAN a grand success: Collector

**The Hindu Bureau**
VISAKHAPATNAM

Collector Dr. A. Mallikarjuna on Wednesday directed his staff to make all arrangements for the smooth conduct of the Indian Navy's MILAN-2024 to be held here in two phases from Feb. 19 to 27. More than 50 foreign ships, 40 warships and submarines will take part.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Deccan Chronicle | |
| **Date** | 18 Jan 24 | **Language**: English |

# MURMU, JAGAN TO GRACE MILAN 2024

**DC CORRESPONDENT**
VISAKHAPATNAM, JAN. 17

The Vice President, Union Defence Minister and AP Chief Minister would be chief guests for the Milan ceremony being held from February 19 to 27 in Visakhapatnam.

A comprehensive review meeting was held on Wednesday at the local VMRDA meeting hall, attended by officials from departments like the Navy, the airport, the port authority, customs, revenue, VMRDA, GVMC, police, and tourism.

Milan-2024 in-charge, Naval Commodore Siraj Azad, explained the programme details for the 12th edition. The event would encompass the Harbour Phase from February 19 to 23 and the Sea Phase from February 24 to 27.

Guests from across the country are expected to witness the event. Naval Commodore Siraj Azad said 50 foreign ships, along with up to 40 warships and submarines, will participate in the Milan celebrations.

The Harbour Phase celebrations will kick off on February 21 at the Naval Auditorium.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Vishalandhra | |
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |


# మిలాన్ - 2024 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ - 2024 ఇన్‌ఛార్జి, నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో దేశ, విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖపట్టణం పోర్టు, నేవల్ డాక్ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని దానిలో భాగంగా 21వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేస్తున్నారని వెల్లడించారు. నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ అజాద్ వివరించారు. అలాగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్ లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉప రాష్ట్రపతి విచ్చేస్తున్నారని నేవల్ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ విశాఖపట్టం వేదికగా ఫిబ్రవరి 19 నుంచి 23వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్బర్ ఫేజ్ (ఆర్.కె. బీచ్ ప్రాంతంలో జరిగే) మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వీవీఐపీ, వీఐపీ రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ ఏరియాలో బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏర్పాట్లలో భాగంగా ముందుగా ఆయా విభాగాల అధికారులు వేడుకలు జరిగే ప్రాంతాల్లో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. సీసీ టీవీ కెమెరాలు, ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఏపీఐఐసీ, ఏయూ గ్రౌండ్స్‌లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుందరీకరణ పనులు చేపట్టాలని, విశ్వప్రియ ఫంక్షన్ హాలు, విశాఖ మ్యూజియంలో కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో సముద్రంలో ఎలాంటి కార్యకలాపాలు



చేపట్టకుండా మత్స్యకారులకు ముందుగానే సమాచారం అందించి అప్రమత్తం చేయాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. డ్రోన్లు, గాలిపటాలు ఎగుర వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఎలాంటి లోపం జరగకుండా అన్ని విభాగాల అధికారులు, నేవీ అధికారులు సమన్వయం వహించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. బీచ్ రోడ్లో శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అతిథులను ఆకర్షించేలా నిర్వహించాలన్నారు. అతిథులకు నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను చూపించాలని, సంబంధిత ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమోడో రాజ్ నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్ కమాండర్లు, డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీఎఫ్ వో, వీఎంఆర్డీఏ సెక్రటరీ, జీవీఎంసీ ఈఈ, మత్స్యశాఖ జేడీ, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**Press Information Bureau**

**Govt of India, PRU Visakhapatnam**

| **Name of the Newspaper** | Eenadu | |
|---|---|---|
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |

# ‘మిలాన్’ వేడుకలకు సమన్వయంతో ఏర్పాట్లు

## కలెక్టర్ మల్లికార్జున



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27 వరకు రెండు విడతలుగా జరగనున్న మిలాన్ - 2024 విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సిరిపురం వి.ఎం.ఆర్.డి.ఎ. సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ నేవీ, ఎయిర్‌పోర్టు, పోర్టు అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షించారు. ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మిలాన్-2024 ఇన్‌ఛార్జి సిరాజ్ ఆజాద్ మాట్లాడుతూ.. 19 నుంచి 23 వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27 వరకు సీ ఫేజ్ మిలాన్ - 2024 కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉపరాష్ట్రపతి, కేంద్ర రక్షణమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు దేశ, విదేశాల నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు మిలాన్‌లో భాగస్వాములు కానున్నాయన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Vaartha | |
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |

# మిలాన్ 2024 వేడుకలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

ఫిబ్రవరి 19 నుంచి 27వరకు రెండు పేజ్‌లుగా మిలాన్ కార్యక్రమాలు -నేవీ అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష -హాజరుకానున్న ఉప రాష్ట్రపతి కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి : జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున




## మిలాన్ 2024 వేడుకలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వరకు రెండు ఫేజ్‌లుగా జరగనున్న మిలాన్ 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్ట ర్ డా.ఎ మల్లికార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డిఏ సమావేశ మందిరంలో నేవీ ఎయిర్ పోర్టు, పోర్ట్ అధారిటీ, కస్టమ్స్ రెవెన్యూ వీఎంఆర్డిఏ జీవీఎంసి , పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ 2024 ఇన్‌చార్జి నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19నుంచి 23వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ 2024కార్యక్రమాలు జరుగుతాయిన దీనికి దేశ విదేశాల నుంచి అతిధులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉపరాష్ట్రపతి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని అన్నారు. 50వ విదేశీ నౌకలు, 40వరకు ముద్ధ నౌకలు సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18,19వ తేదీనవిదేశీ ప్రముఖుల నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 121వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని దానిలో భాగంగా 21వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేస్తున్నారని వెల్లడించారు.నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ ఆజాద్ వివరించారు. అలాగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్‌లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉపరాష్ట్రపతి విచ్చేస్తున్నారని నేవల్ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ విశ్వాఖ వేదికగా ఫిబ్రవరి 19నుంచి 23వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్బర్ ఫేజ్ మిలాన్ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అతిధులకు నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను చూపించాలని సంబంధిత ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమోడో రాజ్‌నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు లెఫ్టినెంట్ కమాండర్లు డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ డీఎఫ్‌వో, వీఎంఆర్డిఏ సెక్రటరీ జీవీఎంసీ ఈఈ, మత్స్యశాఖ జేడీ సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Andhra Jyothi | |
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |

# మిలాన్-2024కు పటిష్ట ఏర్పాట్లు

- వచ్చే నెల 19 నుంచి 27 వరకు రెండు దశలలో నిర్వహణ
- హాజరుకానున్న ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ మంత్రి, ముఖ్యమంత్రి
- అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మల్లికార్జున

**విశాఖపట్నం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):** [illegible]



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

[illegible]

| Press Information Bureau<br><br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Sakshi | |
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |

# మిలాన్‌-24 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- వచ్చే నెల 19 నుంచి 27 వరకు రెండు ఫేజ్‌లుగా మిలాన్‌ కార్యక్రమాలు
- నేవీ అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్‌ మల్లికార్జున
- హాజరుకానున్న ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



మిలాన్‌ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్‌ డాక్టర్‌ మల్లికార్జున

**మహారాణిపేట:** నేవల్‌ కమాండ్‌ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా నిర్వహించనున్న మిలాన్‌-2024 వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ డాక్టర్‌ ఎ.మల్లికార్జున సూచించారు. వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్‌ పోర్టు, పోర్ట్‌ అథారిటీ, కస్టమ్స్‌, రెవెన్యూ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్‌-2024 ఇన్‌ఛార్జి, నేవల్‌ కమోడో సిరజ్‌ ఆజాద్‌ 12వ ఎడిషన్‌ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్‌ ఫేజ్‌, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్‌ మిలాన్‌-2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి జగదీప్‌ ధన్కర్‌, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌ సింగ్‌, ముఖ్యమంత్రి వై.ఎస్‌. జగన్‌మోహన్‌ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. మిలాన్‌ వేడుకల్లో 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్‌ మెరైన్లు భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో దేశ, విదేశాల నుంచి నౌకలు విశాఖ పోర్టు, నేవల్‌ డాక్‌ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. నేవల్‌ ఆడిటోరియం సముద్రికలో హార్బర్‌ ఫేజ్‌ వేడుకలు ప్రారంభమవుతాయని వివరించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్‌ బేస్‌లో అదే రోజు సాయంత్రం మిలాన్‌ విలేజ్‌ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉప రాష్ట్రపతి నేవల్‌ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్‌ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి హాజరవుతారని వెల్లడించారు.

**విజయవంతం చేయండి**

కలెక్టర్‌ డాక్టర్‌ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ మిలాన్‌-2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్‌ ఏరియాలో బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, తాగునీరు, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు వేడుకలు జరిగే ప్రాంతాల్లో పర్యటించాలని, సీసీ టీవీ కెమెరాలు, ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఏపీఐఐసీ, ఏయూ గ్రౌండ్స్‌లో పార్కింగ్‌ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుందరీకరణ పనులు చేపట్టాలని, విశ్వప్రియ ఫంక్షన్‌ హాల్‌, విశాఖ మ్యూజియంలో కూడా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా రోజుల్లో సముద్రంలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండా మత్స్యకారులకు ముందుగానే సమాచారం అందించాలని మత్స్యశాఖ జేడీకి సూచించారు. డ్రోన్లు, గాలిపటాలు ఎగరవేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీచ్‌ రోడ్‌లో శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు అతిథులను ఆకర్షించేలా నిర్వహించాలన్నారు. సమావేశంలో కమోడో రాజేష్‌ శర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్‌ కమాండర్లు, డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌ కుమార్‌, ఆర్డీవో హుస్సేన్‌ సాహెబ్‌, డీఎఫ్‌వో శాంతి స్వరూప్‌, వీఎంఆర్డీఏ సెక్రటరీ దాట్ల కీర్తి, జీవీఎంసీ ఈఈ, మత్స్యశాఖ జేడీ షేక్‌ లాల్‌ మహ్మద్‌, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

| Press Information Bureau<br>Govt of India, PRU Visakhapatnam | | |
|---|---|---|
| **Name of the Newspaper** | Prajasakthi | |
| **Date** | 18 Jan 24 | **Language**: Telugu |


# మిలాన్ వేడుకల ఏర్పాట్లుపై సమీక్ష

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నేవల్ కమాండ్ ఆధ్వర్యాన ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్‌లుగా నిర్వహించే మిలాన్ - 2024 వేడుకల విజయవంతానికి ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సూచించారు. సిరిపురంలోని విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో నేవీ, ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్, రెవెన్యూ, విఎంఆర్‌డిఎ, జివిఎంసి పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా మిలాన్ - 2024 ఇన్‌ఛార్జి, నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరుగుతాయని, దీనికి దేశ విదేశాల నుంచి అతిథులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉప రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. 50 విదేశీ నౌకలు, 40 వరకు యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18, 19 తేదీల్లో దేశ, విదేశాల నుంచి వచ్చే నౌకలు విశాఖపట్టణం పోర్టు, నేవల్ డాక్ యార్డుకు చేరుకుంటాయని చెప్పారు. 19వ తేదీన విదేశీ ప్రముఖులు నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ అజాద్ వివరించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్‌లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉప రాష్ట్రపతి విచ్చేసి సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు.



మిలాన్ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ మిలాన్ - 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వివిఐపి, విఐపిల రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. సమావేశంలో కమోడో రాజ్ నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్ కమాండర్లు, డిసిపి శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, డిఎఫ్ఒ, విఎంఆర్‌డిఎ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.